# ఎస్సీ (బీ) హాస్టల్లో అట్టహాసంగా సంక్షేమ వారోత్సవాలు




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్) లో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “సంక్షేమ వారోత్సవాలు” కార్యక్రమం ఈరోజు ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్--బి లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ గీతాన్ని ఆలపించి, సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ మరియు పోస్టర్లను చూపిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, విద్యా అవకాశాలు, సంక్షేమ పథ కాలు మరియు హాస్టల్ అభివృద్ధి చర్యలపై విద్యార్థులతో సమగ్రంగా చర్చించారు. అలాగే వారం రోజులపాటు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల వివరాలను విద్యార్థులకు తెలియ జేశారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, శానిటేషన్ మరియు పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్విరాన్మెంటల్ శానిటేషన్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసరావు ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి విద్యార్థులకు అవగాప -న కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవడంతో పాటు పర్యావరణ పరి రక్షణలో తమ బాధ్యతను గుర్తించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచిం చారు. ప్రతిరోజు రెండు పూటలా స్నానం చేయాలని, భోజనం చేసే సమయం లో చేతులను సబ్బుతో గాని, లిక్విడ్ తో గాని పరిశుభ్రంగా కడుక్కోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి గోర్లు కత్తిరించు కోవాల ని, నెలకు ఒకసారి హెయిర్ కటింగ్ చేపించుకోవాలని, టాయిలెట్స్ కి వెళ్ళినప్పుడు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, చర్మ వ్యాధులు రాకుండా బట్టలు శుభ్రంగా ఉతికి ఆరబెట్టుకోవాలని, ఇలా వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే ఎలాంటి అనారోగ్యాలకు లోను కాకుండా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.



ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి సిబ్బంది నరేష్, వెంకన్న, శంకర్, తిరుపతి రావు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.